దబ్బరాజుపేట ఎంపీపీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని దబ్బిరాజుపేట మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి -2 పి.బాల భాస్కర రావు గురువారం సందర్శించారు. ఇందులో భాగంగా1,2 తరగతుల విద్యార్థుల విద్యాభ్యాసంను పరిశీలించి తెలుగు,గణితం, అంగ్లము సబ్జెక్టుల్లో విద్యార్థులు సామర్థ్యాలును పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేయగా మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు రుచికరమైన వంటకాలు తయారుచేస్తున్నారని సంతృప్తం వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల పరిసరాలును,మరుగుదొడ్లను పరిశీలించి పలు సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తాడి రాంబాబు గుమ్మడి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ పూర్తి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం/భోగాపురం: ఉత్తరాంధ్రలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ను 2026జూన్ నాటికి పూర్తిచేస్తామనీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ ఉత్తరాంధ్రలోనే కీలకం కానుందని చెప్పారు. విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమనాశ్రయ పనుల ప్రగతిని గురువారం ఆయన పరిశీలించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు నెల్లిమర్ల ఎమ్మెల్యే ముందుగా లోకం మాధవి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు స్వాగతం పలుకుతున్న నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి

సమావేశంలో సీఎం మాట్లాడుతూ భోగాపురం భవిష్యత్‌లో పెద్దఎత్తున అభివృద్ధి చెందబోయే నగరమన్నారు. ఈ ఎయిర్ పోర్టుతో విశాఖపట్నం, విజయనగరం కలిసిపోతుందనీ తెలిపారు.. ఇక్కడ నుంచి శ్రీకాకుళం కూడా కలిసే అవకాశం ఉందన్నారు. ఫేజ్-1లో భోగాపురం వరకు బీచ్ రోడ్డు, ఫేజ్-2లో ఇంకో 50 కిలోమీటర్లు శ్రీకాకుళం, ఫేజ్-3లో మూలపేట పోర్టువరకు రోడ్డు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. మూలపేట నుంచి సమాంతర హైవే, బీచ్‌రోడ్డు ఇప్పుడున్న హైవేకు అనుసంధా నమైతే, మధ్యలో కొన్ని కనెక్టివీలు పెట్టుకుంటే పారిశ్రామి కాభివృద్ధికి అద్భుత నగరంగా మారుతుందన్నారు.

రూ.4,700 కోట్లతో ఫేజ్-1 ప్రారంభం..

భోగాపురం ఎయిర్ పోర్ట్ కు 20 మే, 2015న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలుపగా ,2016 అక్టోబర్ 7న కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. దీనికి అప్పట్లో 2,700 ఎకరాలు కావాలని అనుకున్నామనీ. 2,700 ఎకరాలు సేకరిం చామన్నారు. అప్పట్లో 2023 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయా లని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.. అయితే గత ప్రభుత్వం మొత్తం టింకర్ చేశారనీ ప్రాజెక్టును ఆడుకునే పరిస్థితికి తెచ్చా రన్నారు. ఇప్పుడు మరలా మొదటికి వచ్చిందని చెప్పారు..ఒక 500 ఎకరాలు తీసుకోవడం, లేనిపోని సమస్యలు సృష్టించా రన్నారు. శంకుస్థాపన చేసిన దానికి మరలా శంకుస్థాపన చేశారన్నారు. మొత్తానికి వారి పిల్ల చేష్టలు, పిచ్చోళ్ల చేష్టలతో దీన్ని అతలాకుతలం చేసే పరిస్థితికి వచ్చారని చెప్పారు. ఇప్పటి వరకు 31.8 శాతం పనులు పూర్తయ్యాయనీ తెలిపారు. యాదృచ్ఛికంగా ఉత్తరాంధ్ర బిడ్డ రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రిగా ఉన్నారనీ,. ఈ ప్రాజెక్టు కట్టేవాళ్లు, డెవలపర్ కూడా ఉత్తరాంధ్ర వాళ్లే కావడం వల్ల ఈ ప్రాంతం యొక్క అభివృద్ధి ధ్యేయంగా ఇద్దరూ కూడా దీన్ని డెవలప్ చేయాల్సి ఉందన్నారు.ప్రస్తుతం విశాఖపట్నం ఎయిర్‌పోర్టు 2.8 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందిస్తోందనీ, భోగాపురం ఎయిర్‌పోర్టు 4.5 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందించేలా స్టార్ట్ అవుతుందనీ పేర్కొన్నారు.. దీని కెపాసిటీ 45 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందించే అవకాశం ఉందని తెలిపారు.

ఎకనమిక్ హబ్‌గా భోగాపురం

భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తయితే రాయగఢ్, కోరాపూర్, మల్కన్ గిరి, ఈస్ట్ గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాలకు అనుసంధానం

ఏర్పడుతుందన్నారు.. రివ్యూలో కొన్ని చిన్న చిన్న సమస్యలను కూడా తన దృష్టికి వచ్చాయన్నారు. నేషనల్ హైవే నుంచి 6 కిలోమీటర్ల మేర రోడ్ కనెక్టివిటీ, పాత నేషనల్ హైవేలో 12 చోట్ల కనెక్టివిటీ, జంక్షన్లను అభివృద్ధి చేయాల్సి వుందన్నారు.

ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటాం..

ఎన్డీఏ కూటమికి ఉత్తరాంధ్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారనీ, ఓట్ల వర్షం కురిపించారనీ చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రమంతా సునామీ, ఆ సునామీలో నెంబర్ వన్ ఉత్తరాంధ్ర. గా చెప్పారు.ఉత్తరాంధ్ర కు అత్యంత ప్రాధాన్యమిస్తామని చెపుతూ, జిల్లాల పర్యటనలో మొదటగా ఉత్తరాంధ్రకే వచ్చాననీ తర్వాత రాయలసీమకు వెళతానన్నారు.

హిస్టారికల్ విక్టరీ.. ఐ యామ్ వెరీ హ్యాపీ..

భోగాపురం ఎయిర్‌పోర్టుకు సమాంతరంగా మరో 5-6 ఎయిర్ పోర్టులు వస్తాయని చంద్రబాబు నాయుడు తెలిపారు. కుప్పం, దగదర్తి, మూలపేటలో కూడా ఆలోచిస్తున్నామన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనన్నారు. విశాఖపట్నం రుణం తీర్చుకుం టామని చెప్పారు. ఇక్కడి ప్రజలు చూపించిన అభిమానానికి ఎన్ని సమస్యలున్నా సపోర్ట్‌గా ఉంటామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు కూడా పూర్తి సపోర్ట్ ఉండే ప్రాంతంగా పేర్కొన్నారు. అందువల్లనే టీడీపీ, బీజేపీ, జనసేన కలిసిన తర్వాత ఒక సునామీ క్రియేట్ చేశారన్నారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే లోకం మాధవి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళి, టీడీపీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు, తదితరులు స్వాగతం పలికారు.

సత్య కళాశాల లో ప్రపంచ జనాభా దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోటపాలెం లో ఉన్న సత్య డిగ్రీ & పీజీ కళాశాలలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం ను నిర్వహించారు. ప్రపంచ జనాభా సమస్యలు, సమాజం పై జనాభా పెరుగుదల ప్రభావం గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నాం అని, భూమి మీద జనాభా భారం పెరుగుతున్న కొద్దీ మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది అని, జనాభా పెరుగుదల ప్రభావాలను గుర్తించి పరిష్కారం అన్వేషించే అవగాహన కోసమే ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నాం అని కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణరావు తెలియజేశారు. ఐక్యరాజ్య సమితి ప్రారం భించిన ఈ జనాభా దినోత్సవం ముఖ్యంగా కుటుంబ నియంత్రణ, జనాభా పెరుగుదల కారణంగా చోటు చేసుకున్నటువంటి ఆందోళనలు వాటిని పరిష్కరించడం మొదలయిన విషయాలను నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవడం తో పాటు, మన భూమిని కాపాడుకోవలసిన అవసరంను తెలియజేయటం కోసం ఈ ప్రపంచ జనాభా దినోత్సవం ను జరుపుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి అన్నారు.ఈ కార్క్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి. సూరపు నాయుడు, ఎన్ సి సి ఆఫీసర్ ఎం.ఉదయ్‌కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు బజారులో ప్రజలకు అందుబాటులో నిత్యావసర సరుకులు : ఎమ్మెల్యే కోళ్ల



విశాలాంధ్ర-శృంగవరపుకోట : రైతు బజారుల్లో ప్రజలకు నిత్యా వసర సరుకులను తక్కువ ధర లకు అందుబాటులోకి తీసుకొచ్చి నట్లు ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శృంగ వరపుకోట పట్టణ కేంద్రంలో గల రైతు బజారులో నిత్యావసర సరుకులైన బియ్యం, కందిపప్పు పంపిణీ కార్యక్రమాన్ని అధికారు లతో కలిసి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్ణయించిన ధరల్లోనే ప్రజలకు నిత్యావసరసరుకులు రైతుబజారులో అందుబాటులోకి తీసుకొ చ్చామని, ప్రస్తుత బహిరంగ మార్కెట్లో కందిపప్పు కిలో రూ.181/- ఉంటే రైతు బజారులో కేవలం రూ.160/-లకే అందిస్తున్నామన్నారు. అలాగే బియ్యం స్టీమ్డ్ కిలో రూ.55.85/-, బియ్యం పచ్చి కిలో రూ.52.40/- ఉంటే రైతు బజార్, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల వద్ద కేవలం రూ. 49/-, రూ.48/- ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇకపై నిత్యవసర ధరలు ఇష్టానుసారం పెంచుకుండా ధరల స్థిరీకరణకు రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలు జారీచేశారని తెలిపారు. కార్యక్రమంలో తహ శీల్దార్ కిరణ్ కుమార్, రైతు బజార్ ఏవో, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, టీడీపీ నాయకులు చక్కా కిరణ్ కుమార్, వసంత సత్యారావు, సీహెచ్ సుబ్బారావు, చెల్లయ్య, వసంత వెంకటరమణ, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన కిమిడి బ్రదర్స్







విశాలాంధ్ర -చీపురుపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో మొదటి సారి ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లా, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం పనులను పరిశీలించేందుకు విచ్చేసిన నారా చంద్రబాబుకి ని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున. టీడీపీ కార్యదర్శి కిమిడి రామ్, మల్లిక్ నాయుడు లు వేర్వేరుగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు గత ఎన్నికల్లో కింది కళా వెంకట్రావు ఎన్నికకు కృషి చేసిన తీరును కొనియాడి కిమిడి బ్రదర్స్ ని అభినందించారు. కిమిడి నాగార్జునతో మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు జిల్లావ్యాప్తంగా కష్టపడి పని చేయాలని ఈ భవిష్యత్తు నేను చూసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు కిమిడి నాగార్జున అభిమానులు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో కష్టపడి పార్టీకి అంకితభావంతో పనిచేసిన వారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ప్రాధాన్యత లభిస్తాయని చంద్రబాబు మరోసారి తెలిపారని వారన్నారు. అలాగే చీపురుపల్లి శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎయిర్ పోర్ట్ నందు ఘన స్వాగతం పలికారు.

మాదకద్రవ్యాలను అరికట్టాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా యువత ప్రాణాలతో చెలగాటమాడుతున్న మత్తు మాదకద్రవ్యాలను అరికట్టాలని. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మయూరి జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూర వాసు మాట్లాడుతూరాష్ట్రంలో అధికారంలో వచ్చిన ఎన్డీఏ కూటమి యువత బానిసలుగా మత్తుపదార్థాల అలవాటు పడినటువంటి ఈ మత్తు మాదక ద్రవ్యాలను అరికట్టాలి అంటే ఎన్డీఏ కూటమిని గెలిపించండి అంటూ, వాటిని అరికడతామని,అని ఆంధ్రప్రదేశ్ ప్రజలకుహామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కానీ ఇంతవరకు వాటిపైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం మత్తు పదార్థాలు యధావిధిగా కొనసాగుతూ యువత ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు. ఎందుకంటే దానికి కారణం ముఖ్యంగా జిల్లాలో జరిగినటువంటి మైనర్ బాలిక పై ఒక బాలుడు గంజాయి త్రాగిబాలికను కత్తిచూపించి బెదిరించడమే దీనికి ముఖ్య నిదర్శనం అని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి యువకులను యువకుల ప్రాణాలను కాపాడాలని కోరారు,ఇంతవరకు మత్తుకు మాదకద్రవ్యాలకు యువత మాత్రమే బానిసలుగా మారుతున్నారు అనుకుంటే ఇప్పుడు స్కూల్ విద్యార్థులు మైనర్ విద్యార్థులు కూడా గంజాయి, గుట్కా, మత్తు మాదక ద్రవ్యాలకు బానిసలై వారు ఏం చేస్తున్నారో కూడా తెలియక అతి చిన్న వయసులోనే వారి జీవితాలను నాశనం చేసుకుం టున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మన రాష్ట్ర

ప్రభుత్వం చొరవ తీసుకొని యువతను విద్యార్థులను ఈ మత్తు బారిన పడకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వంశీ, నాగరాజు, శ్రీను, లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి ఎంపికైన వేపాడ ఆదర్శ పాఠశాల విద్యార్థులు

అభినందించిన ప్రిన్సిపల్ ఈశ్వరరావు

విశాలాంధ్ర -వేపాడ: 2024-25 విద్యా సంవత్సరం నకు గాను రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఏ.పి, ఆర్జియుకెటి)లో చదువుటకు వేపాడ మండలం బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాల విద్యా ర్థులు 8 మంది, ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వర రావు గురువారం తెలిపారు.ఐఐఐటి ప్రవేశాల నిమిత్తం గురువారం విడుదలైన ఫలితాలలో ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు 8మంది ఉండడం హర్షణీమన్నారు. వీరిలో ఐఐఐటి నూజివీడు బ్రాంచ్‌కి మమ్మన యామిని, ఉల్లి ఎర్రినాయుడు, గేదెల మేఘన, ఎంపికవ్వగా, ఐఐఐటి ఒంగోలు బ్రాంచ్‌కి లండ చంద్రకళ, అలాగే ఐఐఐటి శ్రీకాకుళం బ్రాంచ్ కి సుంకరి హరిణి, గుమ్మడి చరణ్ కుమార్, రొంగలి మేఘన, ఎర్రంశెట్టి మానసలు ఎంపికయ్యా రన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వర రావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

ట్రిపుల్ ఐటీకి కొట్టాం హైస్కూల్ విద్యార్థులు

శృంగవరపుకోట: కొట్టాం గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు బడబళ్ల పూజిత న్యూజివీడులో, బీల అవినాష్ ఒంగోలు ట్రిపుల్ ఐటీలో, గెడ్డాపు కార్తీక్ శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలోను సీట్లు సాధించారని ప్రధానోపాధ్యాయులు పి.విజయ రామకుమార్ గురువారం వెల్లడించారు. ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించిన విద్యార్థులను హెచ్.ఎం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ట్రిపుల్ ఐటీకి ధర్మవరం విద్యార్థులు

జామి ప్రేమ్ కుమార్ మండ మాధురి బోని హాసిని

ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన జామి ప్రేమ్‌కుమార్, మండ మాధురి, ప్రస్తుతం హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ లో కొత్తగా చేరిన తాటిపూడి రెసిడెన్సియల్ పాఠశాలకు చెందిన బోని హాసిని ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించినట్లు ధర్మవరం హెచ్ ఎం బి.ఉమా మహేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ధర్మవరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన జామి ప్రేమ్‌కుమార్ 581 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానం, అలాగే మండ మాధురి 577 మార్కులతో పాఠశాల ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. అలాగే ధర్మవరం హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ లో కొత్తగా చేరిన తాటిపూడి రెసిడెన్సియల్ పాఠశాలకు చెందిన బోని హాసిని 579 మార్కులు వచ్చాయి. వీరిలో జామి ప్రేమ్ కుమార్ నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపి కవ్వగా, ప్రస్తుతం ధర్మవరం హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ లో చదువుతున్న మండ మాధురి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి, బోని హాసిని నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు తెలిపారు. ఈ విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనందుకు హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ పిజిటీ అధ్యాపకులు, హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంఏ ఫలితాలలో ఆర్ఎస్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: గురువారం జాతీయ స్థాయిలో నిర్వహించిన సీఎంఏ (కాస్ట్ అండ్ మేనేజ్మెంట్) ఫలితాలలో పట్టణంలో ఉన్న ఆర్ఎస్ అకాడమీ విద్యార్థులు మరోసారి జాతీయస్థాయిలో అత్యధిక మార్కులతో పాటు 88% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆర్ఎస్ అకాడమీ క్యాంపస్ డైరెక్టర్ ఏ రమేష్ తెలిపారు. ప్రతి ఏటా ఆర్ఎస్ అకాడమీ ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు పొందడం జరిగిందన్నారు. ఈ సంస్థ ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఇటువంటి విజయాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సర్టిఫికెట్లు పొంది, ఉన్నత విజయాలు సాధించిన ప్రస్తుత విద్యార్థులకు సిబ్బంది అభినందించడంతోపాటు రానున్న కాలంలో వీరంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

కొప్పరవలసలో ఐదుగురికి ఉచిత నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-వంగర : మండలంలో కొప్పరవలస గ్రామంలో ఐదుగురు వృద్ధులకు నిత్యవసర సరుకులను ఉచితంగా అందజేశారు.కొప్పరవలస సేవాదలసభ్యులు సాదెం వెంకట రమణ తదితరులు వీటిని బుధవారం నాడు ఐదుగురు వృద్ధులకు బియ్యం,కందిపప్పు, ఆయిల్ తదితర వాటిని గ్రామంలోనే వారికి పంపిణీ చేశారు.ప్రతీనెల అమృత కలశం లో బియ్యం, కందిపప్పు, ఆయిల్, మొదలగు నిత్యవసర వస్తువులు జూలై నెల కు గానుఅందించడం జరిగింది. ఈకార్యక్రమం లో సేవాదళ్ సభ్యులు సాదెం వెంకటరమణ, సొంగరాంబాబు, తూముల యోగేష్ సొంగ అప్పలనరసమ్మ ు పాల్గొన్నారు.

సమష్టిగా ముందుకు సాగుదాం

వైసిపి విస్తృత స్థాయి సమావేశంలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే శంబంగి,మాజీ ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర-బొబ్బిలి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఒకే కుటుంబంల కలిసిమెలిసి సమిష్టిగా ముందుకు సాగుదాం అని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు , జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు , మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ లు అన్నారు. గురువారం పట్టణంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోవటములు సహజమని ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబంల కలిసిమెలిసి పార్టీకి అండగా నిలవాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ ఓటమికి ఎవరు కృంగిపోవద్దని కార్యకర్తలకు నాయకులకు అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మంచి చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు.రాష్ట్రంలో టిడిపి అరాచకాలు అక్కడక్కడ మితిమీరుతున్నాయని,కక్ష సాధింపు చర్యలు చేపట్టడం మాని అభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు. భోగాపురం గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్ట్ నిర్మాణంలో



రైతులపై ఉన్న అనేక కేసులను వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేసిందని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ భూ సేకరణలో 500 ఎకరాలు భూసేకరణ పైన రాద్ధాంతం చేశారని ఆరోపించారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ పనులు 29 శాతం పనులు పూర్తి చేశామని మిగిలిన పనులు పూర్తిచేసి మొత్తం జిల్లాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు నవలాపురపు రామకృష్ణ, న్యాయవాది రుంకాన ప్రసాద్, తమ్మి రెడ్డి దామోదర్,వైస్ చైర్మన్ గొలగని రమాదేవి, చెలికాని మురళి కృష్ణ రావు, తెంటు పార్వతి, మున్సిపల్లుగు మండలాల ఎంపీపీలు,జడ్పిటిసిలు మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు జేసిఎస్ కన్వీనర్లు, సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర -భోగాపురం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి జిల్లా పర్యటనా ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బుధవారం పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణపనులను పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు ప్రాంతంలో కలెక్టర్ పర్యటించి, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లపై ఎస్‌పి దీపికా పాటిల్‌తో చర్చించారు. ఇప్పటికే నిర్మితమైన రన్‌వేపై ఏర్పాటు చేస్తున్న హెలీప్యాడ్ స్థలాన్ని ముందుగా కలెక్టర్ పరిశీలించారు. అక్కడినుంచి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ వద్దకు చేరుకొని వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. ఇక్కడ ఫొటో ఎగ్జిబిషన్, విఐపి లాంజ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. వర్షాకాలం కావడంతో, జెర్మన్ హేంగర్లతో పటిష్టమైన షెడ్లను నిర్మిం చాలని సూచించారు. అనంతరం టెర్మినల్ భవనం వద్దకు చేరుకొని ఏర్పాట్లపై సమీక్షించారు.టెర్మినల్ భవన నిర్మాణ పనుల పరిశీలన అనంతరం, అక్కడే ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడతారని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తొలిసారిగా ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఏర్పా ట్లు పక్కాగా ఉండాలని, ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీల్లేదని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్‌పి దీపికా పాటిల్‌తో పాటు, జేసీ కె.కార్తీక్, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, జెడ్‌పి సిఈఓ శ్రీధర్ రాజా, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, పోలీసు, ఆర్ అండ్‌బి అధికారులు, జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు హెడ్ రామరాజు, ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో (యన్.సి.సి) బి. సర్టిఫికెట్ల ప్రదానం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజ నీరింగ్ కళాశాలలో (యన్.సి.సి) బి. సర్టిఫికెట్ ప్రధానం జరి గింది. మార్చ్ నెలలో జరిగిన (యన్.సి.సి)బి సర్టిఫికెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత అయిన సీతం(20), సత్య(30),ఉమాభారతి(20) క్యాడెట్స్ కు యన్.సి.సి 2(ఎ)గర్ల్స్ బెటాలియన్ స్టాఫ్ డీ.ఎస్ బొడలే (ఎస్.యమ్) ఆధ్వర్యంలో సర్టిఫికెట్ ప్రధానం జరిగింది. కార్య క్రమంలో సీతం కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ ఎం శశిభూషణ రావు, సీతం ప్రిన్సిపల్ డాక్టర్ రామమూర్తి, డీన్ డాక్టర్ నరేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి,సత్య డిగ్రీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి. సాయి దేవమణి, ఉమాభారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిల్, సీతం కళాశాల లెఫ్టినెంట్ మజ్జి వరలక్ష్మి, లెఫ్టినెంట్ ఎన్. ప్రశాంత్, సి. ఎస్.ఓ.కే. సత్యనారాయణ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు జాకేరు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత : ఏఈ సురేష్‌బాబు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని జాకేరు విద్యుత్ ఉపకేంద్రం నుండి విద్యుత్ సరఫరా శుక్రవారం నిలిపివేస్తున్నట్లు ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జి. సురేష్ బాబుతెలిపారు. విద్యుత్తు ఉపకేంద్రం నిర్వహణ పనులు నిమత్తం శు క్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు, విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలియజేసారు. ఈ మేరకు జాకేరు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో గల జాకేరు, కె.జి.పూడి,ఆర్.ఎస్.పేట, వీరనారాయణం, పి.కె.ఆర్.పురం, గుడివాడ, జగ్గయ్యపేట,అరిగిపాలెం, సోంపురం, సింగరాయి, ఆతవ, ఆకుల సీతంపేట గ్రామాలుకి విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల విద్యుత్తు వినియోగదారులు పరిశ్రమల యజమానులు ఈ విషయంలో దృష్టిలో పెట్టుకొని వారి అవసరం మేరకు పనులను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

రైల్వే సమస్యలు పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే బేబి నాయన



విశాలాంధ్ర -బాడంగి: మండలం డొంకినవలస రైల్వే స్టేషన్లో నెలకొని సమస్య లను పరిష్కారింస్తానని ఎమ్మెల్యే బేబి నాయన తెలిపారు.గురువారం రైల్వేస్టేషన్ లో నెలకొన్న సమస్యలను తెంటు వలస, డొంకినవలస, వీరసాగరం, పెద్దపల్లి తదితర గ్రామాల నాయకులు, రైతులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే పనులవల్ల వర్షపు నీరు వేళ్ళే కాలువలు అన్ని కప్పుపం.డయని వానిని బాగు చేయవలసి అవసరం ఉందని వారంతా ఎమ్మెల్యే కు తెలియచేసారు.దీంతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులు ,రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని వారు అధికారులను సూచించారు.ఆదే విధముగా రైల్వే ఓవర్ బ్రిడ్జిను పొడిగించాలని ఆయా గ్రామాల సర్పంచులు కొరారు. వీటిన్నిటినీ ఎం.పి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ముందుగా నెలకొన్న సమస్య అన్నిటిని వారు పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ఆవు సత్యనారాయణ,తెంటు రవిబాబు, తెంటు చిరంజీవి, ఎల్, సత్యం, ఈశ్వరరావు, రామకృష్ణ తొపాటు పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

చెరువులో పడి బాలుడు మృతి

విశాలాంధ్ర-రాజాం : రాజాం మండలంలోని కంచరాం గ్రామం ఎస్సీ వీధికి చెందిన మూడేళ్ల బాలుడు గొల్ల నవదీప్ ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతిచెందాడు. గురువారం తోటి పిల్లలతో కలిసి వీధిపక్కనే ఉన్న చెరువు వద్ద ఆడుకునేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తూ కాలుజారి చెరువులో పడిపోయాడు. తోటి పిల్లలు బాలుడి తల్లిదండ్రులకు చెప్పగా వారు వెళ్లే సరికి నవదీప్ నీటిలో మునిగి మృతిచెందాడు. ఈఘటనతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరై రోదిస్తున్నారు.

చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: విజయనగరం జిల్లాలో గల నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ పనుల పరిశీలనకు తొలిసారి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గురువారం స్వాగతం పలికారు. ముందుగా విజయనగరం ఎమ్మెల్యే అధితి గజపతిరాజుతో కలిసి ఎమ్మెల్యే లలితకుమారి ముఖ్యమంత్రి చంద్రబాబుకి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్ట్ కు అనుమతులన్నీ వేగవంతం చేస్తాం

-జూన్ 2026 నాటికి ఆపరేషన్ లోకి తేవాలి
- ఎక్స్పీరియన్స్ సెంటర్ లో పవర్ పాయింట్ ను వీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాలాంధ్ర-విజయనగరం/భోగాపురం: భోగాపురం ఎయిర్పోర్ట్ కు అవసరమగు అనుమతులను, కనెక్టివిటీ పనులను వేగవంతం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భోగాపురం ఎయిర్పోర్ట్ పనుల పరిశీలనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం ఎయిర్పోర్ట్ లో జి.ఎం.ఆర్. సంస్థ ఏర్పాటు చేసిన ఎక్స్పీరియన్స్ సెంటర్ ను సందర్శించారు. జి.ఎం.ఆర్. సంస్థ బిజినెస్ చైర్మన్ జిబిఎస్ రాజు, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఐ.పి.రావు పవర్ పాయింట్ ద్వారా ఎయిర్పోర్ట్ కు సంబంధించిన అంశాలను వివరించారు. ఎయిర్పోర్ట్ కు సంబంధించి 97 శాతం ఎర్త్ వర్క్స్ , 32 శాతం రన్వే పనులు, టాక్సీ వే పనులు 16 శాతం వరకు పూర్తయినట్లు పేర్కొన్నారు. ఎయిర్పోర్ట్ కనెక్టివిటీ కి సంబంధించి విశాఖ నుండి భోగాపురం మధ్య 12 క్రిటికల్ జంక్షన్లు ఉన్నాయని, వాటి పై ఫ్లై ఓవర్స్, బ్రిడ్జెస్ వేయవలసిన అవసరం ఉందని , ఇప్పటికే నేషనల్ హై వేస్ అధ్యయనం చేయడం జరిగిందని వివరించారు. భోగాపురం నుండి శ్రీకాకుళం వరకు ఉన్న స్టేట్ హై వేస్ ను 2 లైన్ల నుండి 4 లైన్ల కు మార్చాలని, విశాఖపట్నం బీచ్ నుండి భోగాపురం వరకు 6 లేన్ల రహదారి వేయాలని, డెడికేటెడ్ ఎక్స్ప్రెస్ వే ను వేయడం ద్వారా టూరిజం కారిడార్ ను కూడా అభివృద్ధి చేసినట్లు అవుతుందని సి.ఎం కు తెలిపారు. తారకరామా తీర్థ సాగర్ పూర్తి చేయడం ద్వారా ఎయిర్పోర్ట్ కు నీటి సమస్య లేకుండా చూడాలని వివరించారు. పైప్ లైన్స్ ను 12 కి.మీ వరకు వేయడం జరిగిందని అప్రోచ్ రోడ్, పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వవలసి వుందని తెలిపారు. స్టాఫ్ క్వార్టర్స్ కోసం 24 ఎకరాల భూమి కేటాయించారని, ఇందులో 21 ఎకరాలను ఇప్పటికే అప్పగించారని, 3 ఎకరాల వరకు కోర్ట్ స్టే లో ఉందని, స్టే ఆర్డర్ ను ఎత్తివేసేలా చూడాలని సి ఎం ను కోరారు. 132 కే.వి సబ్ స్టేషన్ కోసం 5.47 ఎకరాలను కేటాయించారని, గత రెండు నెలలుగా బిల్లులు చెల్లించలేదని, నిధులు కేటాయిస్తే ఆ పనులు కూడా పూర్తి చేస్తామని కోరారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ అన్ని రకాల అనుమతులను, నిధులను, కనెక్టివిటీ వ్యవహారాలను అత్యంత ప్రాధాన్యత నచ్చి చేస్తామని, పనూ వేగంగా జరిగి 6 నెలల ముందే ఆపరేషన్ లోకి వచ్చేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కెనడా పౌర విమాన యాన శాఖా మంత్రి కే.రం మోహన్ నాయుడు, రాష్ట్ర్రహ ఎం.ఎస్.ఎం.ఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస రావు , స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎం.పి కలిశెట్టి అప్పల నాయుడు, జిల్లాకు చేనిన శాసన సభ్యులు, జి.ఎం.ఆర్ బిసిఎం బి.వి.ఎన్ రావు, కేంద్ర పౌర విమాన శాఖ కార్యదర్శి, ఎయిర్పోర్ట్ అథారిటీ చైర్మన్ , మాజీ పౌర విమాన శాఖా మంత్రి అశోక్ గజపతి రాజు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ , ఆర్.డి.ఓ సూర్య కళ తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం ఎయిర్ పోర్ట్.పనులను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సీనియర్ నేత,మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామి నాయుడును పలకరిస్తున్న సీఎం

భోగాపురం ఎయిర్ పోర్ట్ వివరాలు తెలుపుతున్న కేంద్ర పౌర విమాన యాన శాఖ మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు

అంగన్వాడీ వ్యవస్థ నిర్వీర్యం కాకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదే...

లోక్‌సత్తా జిల్లా కార్యదర్శి కాంద్రేగుల ప్రసాద్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం కాకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని, 3 నుంచి 5 సంవత్సరాల బాలబాలికలను అంగన్వాడీలోని ప్రి స్కూల్లో చేరే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని లోక్సత్తా పార్టీ జిల్లా కార్యదర్శి కాంద్రేగుల ప్రసాద్ సూచించారు. స్థానిక విలేకరులతో కాంద్రేగుల ప్రసాద్ గురువారం మాట్లాడుతూ దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టకపోతే అంగన్వాడీ వ్యవస్థ నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. గర్భం దాల్చిన దగ్గర నుండి బాలింతల వరకు అంగన్వాడీ సేవలు పొందిన వారు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్చడం వలన అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు లేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రీ స్కూల్ పిల్లలను ప్రయివేటు పాఠశాలలో చేర్చుకోకుండా చర్యలు తీసికోనే విధంగా విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

వ్యర్థాలతో ఆకర్షణీయంగా వినిమయ వస్తువులు...

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: కాదేది వ్యర్థానికనర్హం అంటూ రుజువు చేస్తున్నారు నగరపాలక సంస్థ కు చెందిన ప్రజారోగ్య విభాగం సిబ్బంది. వ్యర్థాలతో వినిమయ వస్తువులను చేయడమే కాక ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఓవైపు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను చైతన్య పరుస్తూనే మరోవైపు వ్యర్థాలతో ఉపయుక్తమైన వస్తువులను తయారు చేస్తూ వినియోగించుకునే విధానం పై అవగాహన కల్పిస్తున్నారు. వ్యర్థాలతో తయారు చేసిన ఆకృతులు చూపరులను ఇట్టే ఆకర్షిస్తున్నాయి. ట్రాక్టర్ టైర్లు నిరుపయోగంగా ఉన్న వాటిని కుర్చీలు, టీపాయలుగా తయారు చేయడం, అలాగే ప్లాస్టిక్ బాటిళ్ల తో గార్డెనింగ్ కు అవసరమైన విధంగా తీర్చిదిద్దడం ఆసక్తిని కలిగిస్తోంది. కొన్ని రకాల వస్తువులను తయారు చేసి వాటిని ఇంటికి ఆకర్షణ ఉండే విధంగా, మొక్కల పెంపకాన్ని చేపట్టేట్టుగా రూపొందిస్తున్నారు. (%===%) విధానంలో వివిధ ఆకృతులను తయారుచేసి ప్రదర్శనకు సన్నాహాలు చేస్తున్నారు. రెడ్యూస్, రీసైకిల్, రియూస్ ఆర్ఆర్ఆర్ అనే విధానాన్ని నూతనంగా రూపొందిస్తూ వ్యర్థాలతో వస్తువులను తయారు చేసి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈ విధానం రానున్న రోజుల్లో మరిన్ని విభిన్న ఆకృతులు తయారీకి దోహదపడగలదన్న ఆశాభావాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు వ్యక్తం చేశారు. ప్రజలు కూడా వ్యర్థాలతో విభిన్న వస్తువులను తయారు చేసి ఇంటికి అలంకరణతో పాటు మొక్కలు పెంచుకునే విధంగా తయారు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం

విశాలాంధ్ర -భోగాపురం: భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానా శ్రయం పనులను పరిశీలించేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌరవిమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడులకు నెల్లిమర్ల నియోజకవర్గం శాసనసభ్యులు లోకం మాధవి, నెల్లిమర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు పుష్ప గుచ్ఛం అందించి గురువారం స్వాగతం పలికారు.

పాడి దుక్కలో మైసూరు మల్లిక వరి విత్తనాలు

విశాలాంధ్ర -మెరకముడిదాం: మండలం లో గరుగుబిల్లి యూనిట్ లో ఉన్న యాడిక గ్రామంలో ఎకరం భూమిలో డ్రై ప్యాడి విధానంలో అంటే పొడి దుక్కిలో వరి పంటను ప్రధాన పంటగా తీసుకొని దానిలో మిశ్రమ పంటలు వేసే పద్ధతిలో 20 సెంట్లు భూమిలో 125 రోజులు పంట కాలము తో పండే మైసూరు మల్లిక అనే దేశీ విత్తనము, 20 సెంట్లు భూమిలో 100 రోజులు పంటకాలంతో పండే నవారా విత్తనమును, 20 సెంట్లు భూమిలో 60 రోజులు పంట కాలము తో పండే విత్తనమును , 35 సెంట్లు భూమిలో గులి రాగి పద్ధతిలో (డైరెక్టర్ సీడ్ షోయింగ్) విత్తనాలను నేరుగా వేసాము మరియు 5 ఐదు సెంట్ల భూమిలో ఏ.టీ.ఎం మోడల్లో వరి వేయడం జరిగినది. ఈ మోడల్స్ ను డీ.పీ.ఎం. ఎం ఆనందరావు వారి ఆదేశాల మేరకు గరుగుబిల్లి యూనిట్ ఇంచార్జ్ బూరాడ శ్రీనివాసరావు వేయడం జరిగింది ఈ పద్ధతి వలన ఖర్చు శ్రమ, ఖర్చు తగ్గించడంతోపాటు అంతర పంటల ద్వారా వచ్చే ఆదాయంతో ప్రధాన పంట యొక్క ఖర్చు చేయవచ్చు. దీంతోపాటు వృధాగా ఉంటున్న ఉద్యానవనాల్లో ఈ పద్ధతిని పాటించడం వలన 365 రోజులు పంటలను పండించుటకు ఈ పద్ధతి మంచి మార్గము. ఈ కార్యక్రమంలో రీజినల్ అధికారి ప్రకాష్, డి ఎల్ ఎం పి సోమునాయుడు , చీపురుపల్లి డివిజన్ మాస్టర్ ట్రైని సూర్య కుమారి , స్థానిక ఐ సి ఆర్ పి పాచిపెంట శివకుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు ఉన్నత స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర-గజపతినగరం : ఆర్య వైశ్యులు ఐక్యమత్యంతో మెలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వి సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు పూసర్ల మోహన్లు అన్నారు గురువారం బొండపల్లిలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మండల సమావేశం రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పల ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది అన్ని రంగాల్లోనూ ఆర్యవైశ్యులు రాణించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగింది.

పశువులను విచ్చలవిడిగా రోడ్లపై విడిచిపెట్టరాదు

కమిషనర్ ఎం ఎం నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పశువులను విచ్చలవిడిగా రోడ్లపై విడిచినట్లయితే అట్టి పశువులను స్వాధీనం చేసుకుని అపరాధ రుసుములను వసూలు చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం ఎం నాయుడు స్పష్టం చేశారు. గురువారం నగరంలోని వివిధ ప్రాంతాలలో క్షేత్రస్థాయి పర్యటనలు చేశారు. పారిశుద్ధ్యం, కాలువల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. నీళ్ళ ట్యాంక్ జంక్షన్లో రహదారిపై విచ్చల విడిగా పశువులను విడిచి రోడ్లపైనే పశు వ్యర్థాలు దర్శనం ఇవ్వడంతో పశు పెంపకం దారులను పిలిచి మందలించారు. ఇటువంటి చర్యలు పునరావృతం అయితే పశువులను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేసారు. అలాగే పశువులను రహదారులపై విడిచిపెట్ట రాదని చెప్పారు. అనంతరం కొత్తపేట నీళ్ళ ట్యాంక్ వద్దకు చేరుకొని అక్కడ నీటి నమూనాలను పరిశీలించారు. ట్యాంకుల పరిశుభ్రత క్రమం తప్పకుండా చేస్తున్నారా లేదా అన్నది గమనించారు. పైపులైన్లు లీకేజీలు లేకుండా సరి చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం కాలువలలో పూడిక పేరుకు పోవడానికి గమనించి తక్షణమే కాలువలను ప్రక్షాళన చేయాలని సూచించారు. కాల్వలో పేరుకు పోయిన చెత్తాచెదారాలను తొల గించాలని చెప్పారు. లేకుంటే వర్షపు నీరు వల్ల ఆయా ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. వర్షాలు కురిసే సమయంలో అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉన్న రీత్యా ముందు జాగ్రత్తలు చేపడుతున్నామన్నారు. ప్రజలు కూడా సహకరించి కాలువల్లో రహదారులుపై చెత్తాచెదారాలు వేయవద్దని సూచించారు. దోమలు వృద్ధి చెందే కేంద్రాలను లేకుండా చూడాలన్నారు. నీరు నిలువలేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జనలను చేయరాదని చెప్పారు. అలా చేసినట్లు గుర్తిస్తే అపరాధ రుసుమును విధిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈఈ కే.శ్రీనివాసరావు, కార్పొరేటర్ అల్లు చాణక్య, పారిశుధ్య పర్యవేక్షకులు రామకృష్ణ, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పరిశీలించి న నాయకులు



విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం, రెల్లివీధి, పోలీస్ స్టేషన్ ఎదురుగా నూతన యస్. సి. కమ్యూటీ హల్ నిర్మాణం కొరకు జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ నిధులు సుమారు 10 లక్షల రూపాయలుతో నిర్మాణం జరుగుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం, జడ్పిటిసి ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, వైస్ఎంపీపీ ప్రతినిధి పతివాడ రాజారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, బెల్లాన వంశీకృష్ణ తో కలిసి పర్యవేక్షించారు, పనులు త్వరితగతినిపూర్తిచేయాలనికోరారు, స్థానిక సర్పంచ్ మంగళగిరి సుధారాణి భవనం నిర్మాణం జరుగుతుంది కానీ అందులో మంచి నీటి బోర్ లేదు కనుక బోరు మంజూరు చేసి నీటి నదుపాయం కల్పించాలని అలాగే ఇంకా మిగిలిన పనులకు నిధులు చాలవని నిధులు కూడా మంజూరు చేయాలనీ ఎంపీపీ, జడ్పిటిసి ప్రతినిధులను కోరగా బోరు వేయిస్తామని ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం హామీ ఇచ్చారు. మిగతా నిధులు జడ్పీ గ్రాంట్ లో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గారికి తెలియ జేసి నిధులు మంజూరు చేస్తామని జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు తెలిపారు, పనులు త్వరగా పూర్తి చేయాలి అని అన్నారు. ఈ పర్యవేక్షణలో మాజీ సొసైటీ అధ్యక్షులు బెల్లాన త్రినాధ, కోరుకొండ దాలయ్య, పొంద్రంకి వాసు, వార్డు మెంబర్ రౌతు పైడిరాజు, బోస్, అద్దూరి కృష్ణ, ప్రభాత్ కుమార్, ఇప్పిలి తిరుమల, మొండేటి శ్రీను, మీసాల ఈశ్వరరావు, దబ్బాడ ఆనంద్, యమ్.కృష్ణ, నాగచైతన్య, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీ మంజూరైనా.... లెక్చరర్లు లేరు!

విశాలాంధ్ర-రామభద్రపురం: సమస్యల పరిష్కారానికి సర్వసభ్య సమావేశం నిర్వహించామని మండల అధ్యక్షులు చొక్కా పు లక్ష్మణరావు అన్నారు. గురువారం ఆయన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా వ్యవసాయ అధికారి పెంటయ్య మాట్లాడారు. ఈ సీజన్ కు 61.16 ధాన్యము సబ్సిడీ ద్వారా గ్రామ సచివాలయాలలో రైతులకు పంపిణీ చేశామని ఈ ఆర్థిక సంవత్సరానికి పి ఎం కిసాన్ పథకం ద్వారా 7836 మంది రైతులకు లబ్ధి జరిగిందని అన్నారు. విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాదరావు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి గ్రామాల్లో తిరిగి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ విద్యా సంవత్సరానికి 332 మంది మొదటి తరగతిలో విద్యార్థిని విద్యార్థులు జాయిన్ అయ్యారని అన్నారు. విద్యార్థులందరికీ పాఠశాల కిట్లు పుస్తకాలు అందజేయడం జరిగిందని అన్నారు. రామభద్రపురం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు రామభద్రపురం హైస్కూల్లో గత ప్రభుత్వము జూనియర్ కాలేజీలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కాలేజీ మంజూరు చేశారు కానీ విద్యార్థులకు బోధించేందుకు అధ్యాపకులను నియమించకపోవడం ఏమిటని ఎంఈఓ అని ఆయన ప్రశ్నించారు. మిర్తి వలస సర్పంచు మజ్జి రాంబాబు మాట్లాడుతూ మా గ్రామంలో 8వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుందని, ముగ్గురు ఉపాధ్యాయులు కొరత ఉందని తక్షణమే విద్యాశాఖ కలుగజేసుకొని ఆ లోటును పూరించాలని అన్నారు. గత ప్రభుత్వము ఇంగ్లీష్ విద్యా విధానం తీసుకువచ్చిందని, కానీ ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులు పాఠశాలలో లేకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మామిడి వలస ఎం పి టి సి సభ్యులు మడక తిరుపతి నాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు జాయినింగ్ చాలా తక్కువగా ఉందని దానికి కారణం ఏమిటని ఎంఈఓని ప్రశ్నించారు. తారాపురం ఎంపీటీసీ సభ్యులు బెవర సునీత మాట్లాడుతూ గ్రామంలో ఆర్టీసీ బస్సులు సక్రంగా ఆపడం లేదని అన్నారు. ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే టైములో ఉదయము 8 గంటల నుంచి 9:30 గంటల మధ్యలో బస్సులు ఆపాలని ఆర్టీసీ డిపో గారికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ, తాసిల్దార్ సులోచన రాణి, పలు శాఖ అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రైతు భరోసా సిబ్బంది కోసం ఎదురుచూపులు...

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గురువారం కుసుమూరు రైతు భరోసా కేంద్రం లో అగ్రికల్చర్ సిబ్బంది కోసం రైతులు ఎదురుచూపులు చూడవలసి వస్తుందని ఆ గ్రామానికి చెందిన పలువురు రైతులు వాపోతున్నారు. రైతు భరోసా సిబ్బంది కేంద్రానికి ఎప్పుడు వస్తారో, ఒక టైం, ఒక పద్ధతి తనకి లేనట్టు ఉందని, రైతులం తనకోసం ఆఫీస్ లో గత మూడు నాలుగు రోజులుగా ఎదురుచూస్తున్నాం అని అన్నారు. ఎరువులు కానీ విత్తనాలు కానీ కావాలి అనుకున్న ఆయన రైతులకు అందుబాటులో ఉండడం లేదని, కౌలు రైతులు గుర్తింపు కోసం పేర్లు నమోదు చేసుకోవాలి అనుకున్న తాను ఉండడం లేదని, ఇలా రోజు ఆఫీస్ కు వచ్చి ఎదురు చూసి తిరిగి వెళ్లిపోతున్నాం అని అన్నారు.

తహసీల్దార్ నేతృత్వంలో సస్పెండ్ అయిన డీలర్లపై విచారణ

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం తహసిల్దార్ వై వి పద్మావతి కమిటీతో గర్భాం కొత్తవీధికి బైరిపురం చెందిన రేషన్ డిపో డీలర్లు గెడ్డపు వేణు, తాడేల శంకర్రావులు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా ఇటీవల సస్పెండ్ అయిన వారిపై తహసీల్దార్ కూడిన కమిటీ గురువారం నాడు బైరీపురం గ్రామంలో గల రామమందిరం వద్ద విచారణ జరిపారు. విచారణకు హాజరు కావాలని ఇద్దరు డీలర్లు కు, ఫిర్యాదుదారుడుకు నోటీసులు జారీ చేయటం జరిగింది. అధికారులు ఇచ్చిన నోటీసులు మేరకు ఫిర్యాదు దారుడు కెంగువ ధనుంజయ విచారణకు హాజరు అయినప్పటికీ సస్పెండ్ అయిన డీలర్లు మాత్రం హాజరు కాలేదు. డీలర్లు ఇద్దరు సస్పెండ్ ను సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించగా, కోర్టు వారు ఆదేశాలు మేరకు సరుకులును జూలై నెలకు సంబంధించినవి డీలర్లు కు అప్పగిస్తూ, విచారణ జరపాలని కోర్టు ఆర్ డి ఓ కు ఉత్తర్వుల్లో జారీచేసింది. కోర్టు ఆదేశాలు మేరకు గురువువారం విచారణ కమిటీ విచారణ నిర్వహించినప్పటికీ డీలర్లు హాజరు కాకపోవటంతో అధికారులు మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉండి విచారణ ఏమాత్రం జరగకపోవటంతో స్థానికులు నుండి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. డీలర్లు ఇద్దరు హాజరు కాకపోవటంతో ఫిర్యాదు దారుడు ధనుంజయ, వి ఆర్ ఓ కార్తీక్ లు నుండి వాంగ్మూలం తీసుకొని రికార్డు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డిటి లు రామారావు, డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్, ఆర్ ఐ నాగమణి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తాడ్డే సన్యాసినాయుడు, తాడ్డే చంద్రశేఖర్,(చందు) తెలుగుదేశం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి మందిరంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-రామభద్రపురం: మండల కేంద్రంలో సత్యసాయి బాబా 99వ జన్మదిన సందర్భంగా సాయి మందిరంలో గురువారము ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ అలేఖ్య 87 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 64 మందికి కంటి సమస్య ఉన్నట్టు గుర్తించారు. వీరందరికీ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని సత్యసాయి మందిర కన్వీనర్ బెవర అప్పలస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధాశ్రమానికి లక్షరూపాయల విరాళం

విశాలాంధ్ర-రాజాం: రాజాం పట్టణంకు చెందిన వ్యాపారవేత్త అందవరపు వెంకటరమణ రాజాం దగ్గర కొండంపేటలో గల అనాథ వృద్ధాశ్రమం కు ఒక లక్షరూపాయలు విరాలంను నిర్వాహకులు శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో అన్నపూర్ణ మేనేజింగ్ డైరెక్టర్ మోనంగి ఆదినారాయణ, టంకాల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

కాలం రాజుపేట లో పశువులకు టీకాలు

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని కాలం రాజుపేట గ్రామంలో పశువులకు ముద్ద చర్మవ్యాధి టీకాలను గురువారం తుమ్మికాపల్లి పశువైద్యాధికారి ఈ వెంకటరమణ పర్యవేక్షణలో టీకాలు వేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులలో ముద్ద చర్మవ్యాధి వస్తే పాల ఉత్పత్తి తగ్గుతుందని తెలిపారు కావున రైతులు అందరూ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు మరియు ఏ హెచ్ ఏ లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలోజగన్నాధవలస గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన మరియు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ వైద్య శిబిరం నెలిమర్ల మిమ్స్ హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ అక్షిత్ కుమార్, ఎంఎస్ ఆర్తో డాక్టర్ నవీన్ కుమార్ జనరల్ మెడిసిన్ డాక్టర్ యశస్విని జనరల్ సర్జన్ పి ఆర్ ఓ జె అప్పలనాయుడు, టీవీ అప్పారావు మరియు పెరుమాళ్ పీహెచ్ సి నేత్ర వైద్యులు వసంత కుమార్ మరియు ఆశ వర్కర్లు పాల్గొనడం అయినది. ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ ప్రతినిధి జి వెంకట రావు, జడ్పిటిసి గర్భాపురామారావు,వైస్ ఎంపీపీ పి అప్పలరాజు ,మాజీ సర్పంచులు,గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించడమైనది. అని గోపాల వలస సర్పంచ్ ప్రతినిధి బంధాల వెంకట్రావు విలేకరులతో తెలిపారు.

16 మంది రోగులకు వైద్య పరీక్షలు

వైద్యాధికారిణి రమాదేవి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బొద్దాం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఓబులయ్యపాలెం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 16 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరిగిందని వైద్యాధికారిణి ఎల్.రమాదేవి అన్నారు. గురువారం ఓబలయ్యపాలెం గ్రామంలో వైద్యాధికారులు ఎల్.రమాదేవి, ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 16 మంది రోగులు పాల్గొనగా వారికి ఒళ్ళునొప్పులు, జలుబు చిన్నచిన్న రుగ్మతలతో ఉన్నవారికి మందులు అందించామన్నారు. అలాగే 5గురికి మలేరియా, ఆర్డిటిటి, రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.అలాగే గ్రామం నలుమూలల బ్లీచింగ్ చల్లి క్లోరినేషన్ చేయించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ పిఎస్ఆర్ మూర్తి, ఎం ఎల్ హెచ్ పి, అరుణ, హెల్త్ అసిస్టెంట్లు శేఖర్ వెంకటరావు దాలినాయుడులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఏపీటిఎఫ్ కు 80 వసంతాలు



విశాలాంధ్ర-గరివిడి : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏర్పడి 80 వసంతాలు అయిన శుభ సందర్భంలో జూబ్లీ, విద్యావైజ్ఞానిక మహాసభలను అక్టోబర్లో విజయనగరంలో నిర్వహించుటకు రాష్ట్ర సంఘం నిర్ణయించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ 1938 విజయనగరం జిల్లా శాఖ సభ్యత్వాలు నమోదు మరియు విరాళాలు సేకరణకు విజయనగరం జిల్లా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు ఎంవి రమణ ఆధ్వర్యంలో ఐఫియా ఉపాధ్యక్షులు వై సత్యం , జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఏ వి శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ మండల నాయకులు ఈశ్వరరావు గరివిడి మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు సందర్శించి సభ్యత్వాలు నమోదు విరాళాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంలో ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర మహాసభలలో ఉపాధ్యాయుల యొక్క సమస్యలను డాక్యుమెంటేషన్ రూపంలో తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసి రికమండేషన్ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఐపియా ఉపాధ్యక్షులు వై సత్యం మాట్లాడుతూ విజయనగరంలో జరుగు 20వ విద్యా వైజ్ఞాని మహాసభలను విజయవంతం చేయవలసిందిగా ఉపాధ్యాయ శ్రేణులను కోరడం జరిగింది. ఈ శుభ సందర్భంలో జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీ ఎంవి రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పాటుపడుతున్న ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడ్రేషన్ను కు మద్దతు పలకవలసిందిగా తెలియ చేయడం జరిగింది.

సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి - మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ ప్రజలు తడి చెత్త ,పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ పారిశుద్ధ్య వాహనాలు అందించాలని, సకాలంలో పట్టణ ప్రజలు ఆస్తి పనులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. మున్సిపల్ సిబ్బంది వార్డు సచివాలయ సిబ్బంది ప్రజా సమస్యల పైన ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో చాకలి వీధి, ఆకుల రెల్లి వీధి, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మరియు సంఘ వీధి ఏరియాలలో పర్యటించారు. సంఘ వీధిలో ఇంటింటి సేకరణ పరిశీలించారు, డ్రైన్లలో డిసిల్టేషన్ చేయు పనులను పరిశీలించారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి ఆసుపత్రి చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు, మునిసిపల్ బావులను పరిశీలించి వాటికి క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు.